ఎన్నికల నియామవళి ప్రకారం నడుచుకోవాలి

● ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, ఏప్రిల్ 18 : లోక్‌సభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో జిల్లాలోని రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు, పౌరులు ఎన్నికల నియామవళికి లోబడి నడుచుకోవాలని ఎస్పీ రాహుల్ హెగ్డే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. జిల్లా వ్యాప్తంగా నిఘా కట్టు దిట్టం చేసినట్లు వెల్లడించారు. ఉల్లంఘటనలకు పాల్పడితే చట్ట ప్రకారం కేసులు తప్పవని హెచ్చరించారు.

వేసవి సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి

వేసవి సెలవుల దృష్ట్యా తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. యువకులకు ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. గత నాలుగు నెలలుగా జిల్లాలో సంభవించిన రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా యువకులే ఉన్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ ఎన్ని భద్రతా చర్యలు తీసుకున్నా వ్యక్తిగత రక్షణ ఉండాలని, వాహనాలు నడిపేటప్పుడు నియంత్రణలో ఉండాలని సూచించారు. ఇన్సూరెన్స్, లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని పేర్కొన్నారు.

కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

● బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణానాయక్

గరిడేపల్లి, ఏప్రిల్ 18 : నల్లగొండ ఎంపీగా బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. అభివృద్ధి జరగాలంటే కేవలం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని అది గమనించి ఓటర్లంతా ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకే ఓటెయ్యాలన్నారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల్లో ఎన్నింటిని సక్రమంగా అమలు చేస్తుందో ఓటర్లు అర్థం చేసుకోవాలన్నారు. రైతు బంధు అందరికి ఇవ్వకపోగా రైతు రుణ మాఫీ చేయాలనేది వాళ్లకయినా గుర్తుందా అని ప్రశ్నించారు. ఆ పార్టీ వారికి పదువులపై ఉన్న సోయి ప్రజల బాగుపై ఉండదన్నారు. కావునా ఓటర్లంతా వాస్తవాలకు దగ్గరగా ఆలోచించి త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి కొలనుపాక సాగర్, తండ్రి: బుచ్చిరాములు అలియాస్ సోమయ్య గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా-రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ నాగారం, గ్రామపంచాయతీ బోర్డు మాచిరెడ్డిపల్లి, మాచిరెడ్డిపల్లి గ్రామ శివారులో గల ఇల్లు ఇ.నెం. 1-59 గల దాని విస్తీర్ణం: 305.5 చ.గ.లు సరియగు 255.43 చ.మీ.లలో ఏ.సి.సి. కట్టుబడి విస్తీర్ణం: 100.00 చ.అ.లు నిర్మించబడినట్టి ఇల్లు రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. ఉత్తరం: శీల మల్లయ్య గారి ఇల్లు, దక్షిణం: 12 అడుగుల రోడ్డు, తూర్పు: వడ్డె అంజయ్య గారి ఖాళీస్థలము, పడమర: 15 అడుగుల రోడ్డు.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

డీజేలకు అనుమతి తప్పనిసరి

● హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 18 : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సర్కిల్‌లో డీజేలకు అనుమతి లేదని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి కార్యక్రమాలకు అయినా డీజే పెట్టుకోవాలంటే ఎన్నికల రిటర్నింగ్ అధికారి దగ్గర తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి తీసుకోకుండా పెండ్లి వేడుకలో వాడిన డీజే వాహనాన్ని సీజ్ చేసి యాజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి సంగు మల్లయ్య, తండ్రి: నర్సయ్య గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా-రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ తిరుమలగిరి, గ్రామపంచాయతీ బోర్డు మాలిపురం, రెవిన్యూ గ్రామము మాలిపురం శివారులో సర్వే నెం. 167లో ప్లాటు నెం. 116 గల దాని విస్తీర్ణం: 189.00 చ.గ.లు సరియగు 158.02 చ.మీ. గల స్థలము ఇంటిరీయర్ రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగియున్నది. తూర్పు: 24 అడుగుల రోడ్డు, పడమర: ప్లాటు ఎం. 113, ఉత్తరం: ప్లాటు ఎం. 116, దక్షిణం: ప్లాటు ఎం. 116/1.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి కొంగరి శోభన్‌బాబు, తండ్రి: అంజయ్య గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా-రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, తిరుమలగిరి మున్సిపల్ శివారులో గల ఇల్లు ఇ.నెం. 6-37లో ఉత్తర భాగము గలది పూర్తిగా శిథిలమై కూల్చబడి ప్రస్తుతము ఖాళీస్థలము గల దాని విస్తీర్ణం: 90.00 చ.గ.లు సరియగు 75.25 చ.మీ.లగల స్థలము 6వ బ్లాకు Ambedkar Nagar Colony ఏరియాలో సమీపంలో యుండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. ఉత్తరం: 12 అడుగుల రోడ్డు, దక్షిణం: కొంగరి సోమల్లు గారిదైన ఇంటి నెంబరు గల ఖాళీస్థలము, తూర్పు: బలుగుల సోమయ్య గారి ఇల్లు, పడమర: 12 అడుగుల రోడ్డు.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి మందపురి లక్ష్మి, భర్త: కొమిరెల్లి గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా-రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ తిరుమలగిరి, గ్రామపంచాయతీ బోర్డు మామిడాల, మామిడాల గ్రామ శివారులో గల ఇల్లు ఇ.నెం. 2-134 గల దాని విస్తీర్ణం: 200.00 చ.గ.లు సరియగు 167.22 చ.మీ.లలో కట్టుబడి విస్తీర్ణం: 100.00 చ.అ.లు ఏ.సి.సి. గా నిర్మించబడినట్టి ఇల్లు ఇంటీరియల్ రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. ఉత్తరం: మందపురి సోమయ్య గారి ఇల్లు, దక్షిణం: రంగు క్రిష్టయ్య గారి ఖాళీస్థలం, తూర్పు: సి.సి. రోడ్డు, పడమర: సి.సి. రోడ్డు.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి కొమ్ము యాకమ్మ, భర్త: వెంకన్న గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా-రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ తిరుమలగిరి, గ్రామపంచాయతీ బోర్డు జలాల్‌పురం, జలాల్‌పురం గ్రామ శివారులో గల ఇల్లు ఇ.నెం. 1-45 గల దాని విస్తీర్ణం: 139.00 చ.గ.లు సరియగు 116.22 చ.మీ.లలో కట్టుబడి విస్తీర్ణం: 100.00 చ.అ.లు ఆర్.సి.సి. గా నిర్మించబడినట్టి ఇల్లు ఇంటీరియల్ రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. ఉత్తరం: కొమ్ము వీరేశం గారి ఇల్లు, దక్షిణం: బాట, తూర్పు: కొమ్ము పెద్దసాయిలు గారి ఇల్లు, పడమర: 15 అడుగుల రోడ్డు.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

★ **నేను, విజయ్ కుమార్ బోయినపల్లి** S/o. శేషగిరి రావు బోయినపల్లి, ఫ్లాట్ నెం: 305, శ్రీసాయి రెసిడెన్సీ, GK హాస్పిటల్ దగ్గర, నల్గొండ, తెలంగాణ. అన్ని భవిష్యత్తు ప్రయోజనాల కోసం నా పేరును విజయ కుమార్ బోయినపల్లిగా మార్చుకున్నాను.
NT-00377

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

వేసవి దుక్కులతో ప్రయోజనాలు

● చీడ పురుగులు, కలుపు నివారణ

వేసవి దుక్కి దున్నతున్న రైతు (ఫైల్)

నేరేడుచర్ల, ఏప్రిల్ 18 : యాసంగి పంటలు పూర్తి అయిన వెంటనే వేసవి దుక్కులు చేయాలి. కానీ వేసవి కాలంలో దుక్కి దున్నడాన్ని రైతులు వృథా ఖర్చుగా భావిస్తుంటారు. కానీ ఆ దుక్కుల వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని గ్రహించాలి. యాసంగి పంటల కోతల తర్వాత మళ్లీ వానకాలం వచ్చే వరకు నేలను దుక్కి చేయకుండా వదిలేస్తుంటారు. వేసవి దుక్కులు చేయకుంటే తలెత్తే నష్టాలు, చేస్తే కలిగే ప్రయోజనాలు, ఉపయోగాలపై ప్రత్యేక కథనం.

వేసవిలో దుక్కి దున్నకుంటే..

కలుపు మొక్కలు విపరీతంగా పెరిగి నీటిని, పోషక పదార్థాలను గ్రహిస్తూ భూసారం తగ్గడానికి దోహదపడతాయి. భూమిలోని లోతైన పొరల నుంచి కూడా తేమను తీసుకుంటూ, ఆవిరి రూపంలో బయటకు పంపుతాయి. దీనివల్ల ముడి పోషకాల కొరత ఏర్పడి తర్వాత వేసే పంటలకు అత్యధిక మోతాదుల్లో రసాయన ఎరువులను వాడాల్సిన అవసరం ఉంటుంది. పంట తర్వాత దుక్కి దున్నకుండా భూమిని వదిలివేయడం వల్ల మళ్లీ వానాకాలం వచ్చిన తర్వాత భూమిని దుక్కి చేసి, సిద్ధం చేసేందుకు అలస్యమవుతుంది. దీనివల్ల పంటను సరైన సమయాల్లో విత్తుకోలేరు.

ప్రయోజనాలు..

* చీడపీడల నివారణ :

పంటలు ఉండని వేసవి కాలంలో చీడ పురుగులు, తెగుళ్లను కలుగజేసే శిలీంద్రాలు మొదలైనవి భూమిలో ఆశ్రయం పొందుతాయి. వేరుశనగ, చెరుకు, పండ్లచెట్లను ఆశించే వేరుపురుగులు ఆపరాలు, పత్తి, కంది మొదలైన పంటలను ఆశించే పచ్చపురుగు, లద్దెపురుగు, బొంతపురుగు, దాసరి పురుగులు కోశస్థదశలో భూమిలోనే ఉంటాయి. తొలకరి వర్షాలు కురిసినప్పుడు రెక్క పురుగులు ప్యూపాల నుంచి బయటకు వచ్చి తిరిగి పంటలను ఆశించి నష్ట పరుస్తాయి. వేసవిలో లోతు దుక్కులు చేయడం వల్ల నేలలో ఉన్న చీడపురుగుల కోశస్థదశలు, గుడ్లు బయటపడి ఎండ వేడికి చనిపోతాయి.

* కలుపు నివారణ :

వేసవి దుక్కులు చేయడం వల్ల బహువార్షిక కలుపు మొక్కలైన తుంగ, గరిక, రెల్లదర్భ వంటి కలుపు మొక్కలు నాశనమవుతాయి. కలుపు మొక్కలు ప్రత్యక్షంగా నష్టం కలిగించడంతో పాటు పరోక్షంగా చీడపీడలకు ఆశ్రయం ఇచ్చి, పంట నష్టానికి కారణమవుతాయి.

* నేలలో నీటి నిల్వ :

వేసవి దుక్కులను వాలుకు అడ్డంగా చేసుకోవాలి. వాలువెంట దున్నితే నేల విపరీతమైన కోతకు గురవుతుంది. సాళ్ల వెంట నీరు పరుగెత్తి సారవంతమైన మట్టి వాలుకు కొట్టుకుపోతుంది. వేసవి దుక్కులు చేసే ముందు పొలంలో పశువుల ఎరువు గానీ, కంపోస్ట్ గానీ, చెరువు మట్టి గానీ వెదజల్లడం వల్ల నేలకు తేమను నిలుపుకునే శక్తి పెరుగుతుంది.

* నేల గుల్లబారడం :

వేసవిలో లోతుగా దుక్కి చేసినప్పుడు, ఆ తర్వాత తొలకరి వర్షాలకు కల్టివేటరుతో దున్నినప్పుడు నేల బాగా గుల్లబారుతుంది. పంట మొక్కల వేర్లు బాగా విస్తరించడానికి అనుకూలంగా ఉంటుంది. మేలు చేసే సూక్ష్మాతి సూక్ష్మజీవులు గణనీయంగా వృద్ధి చెందడంతో పాటు వానపాముల సంతతి కూడ గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

* పంట అవశేషాల సద్వినియోగం :

లోతు దుక్కి దున్నినప్పుడు పంట కోతల తర్వాత మిగిలిన పంట అవశేషాలు, కలుపు మొక్కలు, పంటల నుంచి రాలిపడిన ఆకులు వంటి వివిధ సేంద్రియ పదార్థాలు నేలలో కలిసి సేంద్రియ ఎరువుగా మారుతాయి. దాంతో నేలలో సేంద్రియ కర్బన శాతం, పోషక పదార్థాలు పెరిగే అవకాశం ఉంటుంది.

వేసవి దుక్కులతో రైతులకు మేలు

వేసవిలో రైతులు నిర్లక్ష్యం చేయకుండా దుక్కులు దున్నితే అనేక లాభాలు కలుగుతాయి. వేసవిలో లోతుగా దుక్కి చేసినప్పుడు పంట మొక్క వేర్లు బాగా విస్తరించడానికి అనుకూలంగా ఉంటుంది. చీడపీడల నివారణ తగ్గుతుంది. వేసవి దుక్కులపై రైతులు అవగాహన పెంచుకుని దుక్కులు దున్నుకోవాలి.

– జావీద్, ఏఓ, నేరేడుచర్ల

నేడు జాజిరెడ్డిగూడెంలో క్యామ మల్లేశ్ ఎన్నికల ప్రచారం

నాగారం/ అర్వపల్లి, ఏప్రిల్ 18 : జాజిరెడ్డిగూడెం మండలంలో శుక్రవారం జరిగే బీఆర్‌ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌యాదవ్ ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాగారం మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, అర్వపల్లి మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ అన్నారు. గురువారం వారు మాట్లాతూ.. శుక్రవారం ఉదయం యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్వపల్లి వై జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజా సమస్యలపై సీపీఎం పోరాటం : మల్లు లక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

నూతనకల్, ఏప్రిల్ 18: ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడేది సీపీఎం అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తొట్ల మల్సూరు స్మారక భవనంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. సీపీఎం భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఎండీ జాహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ పదేండ్ల పాలనలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకినట్లు చెప్పారు. దేశంలో బీజేపీ కుల, మతాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు కందాల శంకర్‌రెడ్డి, ఉప్పల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చంద్రమౌళి, అవిలయ్య, సైదులు, వీరమల్లు పాల్గొన్నారు.

నేటి నుంచి కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

నేరేడుచర్ల, ఏప్రిల్ 18 : నేరేడుచర్ల పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయ సమీపంలో నూతనంగా నిర్మించిన కోదండ రామలయంలో ఈ నెల 19 నుంచి 21 వరకు నిర్వహించే విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యాక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మూడు రోజుల ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలను అందంగా అలంకరించారు. ఉత్సవాల్లో పూజలు, హోమాలు నిర్వహించేందుకు ఆలయ ఆవరణలో యాగశాల, భక్తులు పూజలు చేయడానికి కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 21న విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠకు వేలాది మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున భక్తులకు ఎండ తగులకుండా షామియానాలు వేసి కూలర్లను ఏర్పాటు చేశారు.

ఫణిగిరి బౌద్ధ శిల్ప సంపదను వారసత్వ సంపదగా గుర్తించాలి

● బోధిసత్వ ఫౌండేషన్ అధ్యక్షుడు వీరమల్లుయాదవ్

నాగారం, ఏప్రిల్ 18 : బౌద్ధ క్షేత్రం ఫణిగిరిలో ఉన్న బౌద్ధ వారసత్వ సంపదను, బుద్ధుడి స్మారక కట్టాలను, శిల్ప సంపదలను వారసత్వ సంపదగా గుర్తించాలని బోధిసత్వ ఫౌండేషన్ అధ్యక్షుడు పులిగిల్ల వీరమల్లుయాదవ్ కోరారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ఫణిగిరిలో విలేకరులతో ఆయన మాట్లాడారు. వెలకట్టలేని వారసత్వ సంపద ఫణిగిరిలో ఉన్నందున ప్రభుత్వం యునెస్కో సహకారంతో వారసత్వ సంపదగా గుర్తించడానికి కృషి చేయాలన్నారు. ఒకప్పుడు అతి పెద్ద జాతీయ రహదారి ఉత్తర బారతదేశాన్ని దక్షిణపదంతో కలిపిన ఏకైక రహదారి మార్గం ఫణిగిరిలో ఉన్నదని ఆధారాలతో నివేదికలను ఇచ్చి దీనిపై మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పిస్తున్న సీహెచ్ఓ చరణ్

ఎండలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

అర్వపల్లి, ఏప్రిల్ 18 : ఉపాధి హామీ కూలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పని చేసే హమాలీలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకోవాలని సీహెచ్ఓ ఎల్.చరణ్ అన్నారు. గురువారం తిమ్మాపురంలో ఉపాధి హామీ, ఐకేపీ కార్మికులకు వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఎక్కువగా మంచినీళ్లు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, ఎంపీహెచ్ఏ దుర్గ, ఆశ కార్యకర్త స్వరూప పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గరిడేపల్లి, ఏప్రిల్ 18 : 33/11 కెవి కల్మల్‌చెర్వు సబ్‌స్టేషన్‌లో గల కల్మల్‌చెర్వు ఫీడర్ లైన్ల కింద గల చెట్ల కొమ్మలను తొలగించడం కోసం శుక్రవారం ఉదయం 8 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ రావిరాల నగేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆ ఫీడర్ పరిధిలోని వినియోగదారులు విషయంను గ్రహించి సహకరించాలని కోరారు.

'రేవంత్‌రెడ్డికి పతనం తప్పదు'

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 18 : మాదిగలతో పెట్టుకుంటే సీఎం రేవంత్‌రెడ్డికి పతనం తప్పదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్‌బాబుమాదిగ అన్నారు. గురువారం స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట జన జాతర సభలో మందకృష్ణ మాదిగపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని మందకృష్ణ మాదిగకు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే మాదిగ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తదని ఆయన హెచ్చరించారు. ఎంఎస్‌పీ జాతీయ నాయకులు చిన్న శ్రీరాములు పాల్గొన్నారు.

ట్రాలీ యూనియన్ నూతన కమిటీ

హుజూర్‌నగర్, ఏప్రిల్ 18 : బీఆర్‌ఎస్‌కేవీ అనుబంధ ట్రాలీ యూనియన్ నూతన కమిటీని నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొల్లం నాగేందర్, ప్రధాన కార్యదర్శి వీరమల్లు, ఉపాధ్యక్షుడిగా శంకర్, కోశాధికారిగా గౌస్, కమిటీ సభ్యులుగా మంగయ్య, శ్రీను ను ఎన్నుకున్నారు.

ఏపూర్‌లో చలివేంద్రం ప్రారంభం

ఆత్మకూర్.ఎస్, ఏప్రిల్ 18 : మండలంలోని ఏపూరు గ్రామంలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్ష, కార్యదర్శులు పోకబత్తిని వంశీ, కల్లెపల్లి కిరణ్ మాట్లాడుతూ చలివేంద్రాన్ని పాదచారులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు పోకబత్తిని నవీన్, కస్తూరి నాగరాజు, బోయిళ్ల రంజిత్, వర్ధ రాము, కస్తూరి నరేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

45 లీటర్ల పశువుల కొవ్వు స్వాధీనం

కోదాడ రూరల్, ఏప్రిల్ 18 : 45 లీటర్ల పశువుల కొవ్వును పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన పట్టణ పరిధి సాలార్‌జంగ్‌పేట్‌లో గురువారం జరిగింది. పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం.. సాలార్‌జంగ్‌పేట్‌కు చెందిన మటన్ సెంటర్ నిర్వాహకుడు ఎస్‌కే యాదుల్ పశువుల కొవ్వును హైదరాబాద్‌కు చెందిన ఆయిల్ తయారీ వ్యాపారికి అమ్మేందుకు 45 లీటర్ల కొవ్వును స్టాక్ పెట్టిన్నట్లు సమాచారం మేరకు సిబ్బందితో రైడ్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే పద్మావతీరెడ్డి, జానారెడ్డి, వేనేపల్లి చందర్‌రావు

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

● మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కోదాడ, ఏప్రిల్ 18 : విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులు మంత్రికి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలు ప్రధానంగా హెల్త్ కార్డులతో వంద శాతం వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల అనంతరం సీఎంతో విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర నాయకత్వంతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని సమస్యలు పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ఇరిగేషన్ మంత్రిగా సాగర్ ఎడమ కాల్వపై ఉన్న లిఫ్టులన్నీ పనిచేసే విధంగా పునరుద్దరించనున్నట్లు వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ.. విద్యా సంస్థలకు కావాల్సిన మౌలిక సదుపాయాల వివరాలను తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెల సీతారామయ్య, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొలు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాస్‌రావు,

అసోసియేట్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కోశాధికారి అమృతారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీలారమేశ్, మాజీ డీసీసీబీ అధ్యక్షుడు పాండురంగారావు పాల్గొన్నారు.

'ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలి'

బీజేపీ నేతృత్వంలోని మోదీ ప్రభుత్వంలో దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్రాలకు విఘాతం ఏర్పడిందని కావునా జరుగబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఫాసిస్ట్ మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కోదాడలో కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కమ్యూనిస్టులతో సహా ప్రజా సంఘాలు మతతత్వ బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ విడుత బీజేపీ గెలిస్తే అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం పొంచి ఉన్నదని, ఈ దుష్పరిణామన్ని అడ్డుకునేందుకు దేశంలోని అన్ని శక్తులు ఏకమై బీజేపీని ఓడించేందుకు కంకణబద్దులు కావాలన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. సమావేశంలో వెంకటరత్నం బాబు, లక్ష్మీనారాయణరెడ్డి, జయవీర్‌రెడ్డి, వంగవీటి రామారావు, చుండూరు ప్రసాద్, కొణతం ఉమ పాల్గొన్నారు.

శ్రీరామచంద్రుడి పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీరాముడి పట్టాభిషేక మహోత్సవం

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 18 : జిల్లా కేంద్రంలోని వేదాంత భజన మందిరంలో తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న శ్రీరామ నవరాత్రోత్సవాలు శ్రీరామ నవమి అనంతరం శ్రీరాముడి పట్టాభిషేక మహోత్సవంతో గురువారం పరిసమాప్తి అయ్యాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో శ్రీరామ చంద్రస్వామికి విశ్వక్సేన పూజను నిర్వహించి వైభవంగా పట్టాభిషేక మహోత్సవం గావించారు. హనుమంత వాహనంపై జిల్లా కేంద్రంలోని పుర వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం సీతారామచంద్రస్వామి వారికి పవలింపు సేవ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు ధరూరి సింగారాచార్యులు, సహాయ అర్చకుడు రాఘవాచార్యులు,

ఆలయ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర్‌రావు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్ ఇప్పించండి సారూ..

● దివ్యాంగురాలి వేడుకోలు

రామ నర్సమ్మ

ఆత్మకూర్.ఎస్, ఏప్రిల్ 18 : మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన నిరుపేద దివ్యాంగురాలు రేసు రామనర్సమ్మ అంగవైకల్యంతో బాధపడుతున్నది. ఆమెకు గతంలో బోదకాలు ఉండడంతో సదరం సర్టిఫికెట్ కోసం మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకున్నది. పరిశీలించిన డాక్టర్లు 27 శాతం మాత్రమే అంగ వైకల్యం ఉన్నదని నిర్ధారణ చేశారు. అయితే కొద్ది రోజులకు బోదకాలు ముదరడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేసి మోకాలు కింది భాగం వరకు తొలగించారు. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేద్దామంటే గతంలో దరఖాస్తు చేసుకున్నందున కొత్తగా దరఖాస్తు కావడం లేదు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఉన్నతాధికారులకు విన్నవించి దరఖాస్తు ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది. సూర్యాపేటలోని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులను సంప్రదించి ఏండ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సర్టిఫికెట్ ఇవ్వడం లేదు. నిరుపేద పైగా దివ్యాంగురాలు కావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సదరం సర్టిఫికెట్ ఇప్పిస్తే ప్రభుత్వం ద్వారా వచ్చే పెన్షన్‌తో జీవనం సాగిస్తానని రామనర్సమ్మ వేడుకుంది.

వేగంగా ధాన్యం కొనుగోళ్లు : తాసీల్దార్ శ్రీనివాసులు



అర్వపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ శ్రీనివాసులు

అర్వపల్లి, ఏప్రిల్ 18 : మండలంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్నదని తాసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 575 మంది రైతుల నుంచి 48,305 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఐకేపీ సెంటర్ల ద్వారా 509 మంది రైతుల నుంచి 35,000 క్వింటాళ్లు, పీఏసీఎస్ నుంచి 25 మంది రైతుల ద్వారా 1,350 క్వింటాళ్లు, మార్క్స్ సొసైటీ నుంచి 141 మంది రైతుల ద్వారా 11,955 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. అనంతరం అర్వపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఏఓ శశిధర్, ఏపీఎం వలిశెట్టి మల్లేశ్, ఏఈఓ శోభారాణి ఉన్నారు.